# పాఠం 6: పది ఆజ్ఞలు

**పాఠ్య సారాంశం:**
దేవుని పిల్లలుగా ఇశ్రాయేలు ప్రజల యొక్క గుర్తింపును భద్రపరచుటకు ఆయన వారికి కొన్ని నియమాలను ఇచ్చాడు. అదే విధంగా, దేవుడు మనలను నడిపిస్తాడని, మనకు బోధిస్తాడని నమ్మినప్పుడు మనము శాంతియుతముగాను స్వాతంత్ర్యముగాను నివసించుటకు దేవుని నియమాలు సహాయం చేస్తాయి.

**ముఖ్య అంశము:**
దేవుని నియమాలను అనుసరించుట నాకు స్వాతంత్ర్యమునిస్తుంది.

**పాఠ్య లక్ష్యములు:**
* పిల్లలు పది ఆజ్ఞలను విని ఇశ్రాయేలు ప్రజలకు వాటి యొక్క అవసరతను కనుగొంటారు.
* దేవుని నియమాలు ఎందుకు మంచివి మరియు ఆయన తన ప్రేమను ఎలా చూపిస్తాడు అను విషయములను గూర్చి పిల్లలు చర్చిస్తారు.

**బైబిలు భాగము:**
నిర్గమకాండము 16, 19–20, 24, 31–32, 34

**ముఖ్య వచనము:**
**దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది. 2 తిమోతి 3:16-17**

**అవసరమైన వస్తువులు:**
* బైబిలు
* సూపర్‌బుక్ ఎపిసోడ్ #105
* గోలీ లేక ఒక నున్నటి, చిన్న బంతి (రాయి, గోలీ, లేక ఇలాటిదేదైనా).
* అంచులు లేని పెద్ద గాజు ప్లేటు
* అంచులు ఉన్న లోతైన గాజు గిన్నె



## ఆరంభం *(సుమారుగా 5 నిమిషాలు)*

మిమ్మును మరలా చూడడం సంతోషకరం! క్రొత్తగా వచ్చినవారికి స్వాగతం. మీరు ఇక్కడికి వచ్చినందుకు సంతోషించుచున్నాము. ఇంతకు ముందు ఇక్కడకి వచ్చినవారు, మనము ఏమి మాట్లాడుకున్నామో చెప్పగలరా?

*పిల్లలు చెప్పు కొన్ని జవాబులను విని ముందుకు కొనసాగండి.*

మంచిది! ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు నుండి విడిపించినప్పుడు దేవుడు తన శక్తిని ఎలా చూపాడో మనము మాట్లాడాము. దేవుడు ఐగుప్తు మీదికి తెగుళ్లను పంపి, ఇశ్రాయేలు ప్రజలు స్వాతంత్ర్యములోనికి ప్రవేశించునట్లు యెర్ర సముద్రమును పాయలుగా చేశాడు.

ఈ రోజు, మోషే మరియు ఇశ్రాయేలు ప్రజలను గూర్చి మరొక కథను వినబోవుచున్నాము. ఐగుప్తీయుల నుండి ఆయన ప్రజలను దేవుడు విడిపించిన కొద్ది రోజులకే ఈ సన్నివేశము జరిగింది.

ఇశ్రాయేలు ప్రజలు స్వాతంత్ర్యమును అనుభవించాలని దేవుడు కోరాడు కాబట్టి వారికి కొన్ని నియమాలను ఇచ్చాడు. "నియమాలు మనకు ఎలా స్వాతంత్ర్యమును ఇవ్వగలవు?" అని మీరు అనుకోవచ్చు. దీనికి జవాబును పొందుటకు ఈ పాఠం అయ్యే వరకు మీరు ధ్యాస పెట్టాలి.

అయితే కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును నేర్చుకుందాము.

## ముఖ్య అంశము

కదలికలతో ముఖ్య అంశమును పరీక్షించుచుండగా నన్ను వెంబడించండి:

**దేవుని** *(మీ చేతులను ఆకాశము వైపుకు ఎత్తండి.)*
**నియమాలను** *(ఒక పుస్తకమును చదువుచున్నట్లు మీ చేతులను కలపండి)*
**అనుసరించుట** *(ఉన్న చోటనే నడవండి.)*
**నన్ను** *(మీ చేతులను ఛాతి మీదికి లాగండి.)*
**స్వతంత్రుని చేస్తుంది.** *(మీ చేతులు విప్పి వాటిని బారలుగా తెరవండి.)*

ముఖ్య అంశమును రెండుసార్లు పునరావృత్తం చేయండి. తరువాత ముందుకు సాగండి.

ఈ రోజు, మన సూపర్‌బుక్ ఎపిసోడ్ లో, క్రిస్, జాయ్, గిజ్మోలు అరణ్యములో ప్రయాణం చేయుచున్న మోషేను, ఇశ్రాయేలు ప్రజలను కలుసుకుంటారు.

ఈ ఎపిసోడ్ లో, ఇశ్రాయేలు ప్రజలకు పది ఆజ్ఞలు ఎందుకు అవసరమైయ్యాయో కారణాలు వెదకండి.

## సూపర్‌బుక్ ఎపిసోడ్ #105ను చూపించండి *(సుమారుగా 30 నిమిషాలు)*

కాబట్టి ఇశ్రాయేలు ప్రజలకు పది ఆజ్ఞలు ఎందుకు అవసరమయ్యాయి? *(కొన్ని జవాబులను విని స్పందించండి.)*

దేవుడు వారిని బానిసత్వమును నుండి విడిపించిన తరువాత, ఐగుప్తీయుల నుండి దూరంగా యెర్ర సముద్రమును దాటించిన తరువాత, మరియు అరణ్యములో ఆహారమిచ్చిన తరువాత కూడా — వారు దేవుని సందేహించారు. వారు దేవుని నమ్మలేదు, మరియు వారికి విశ్వాసము లోపించింది. వారు భయపడ్డారు. వారు మోషేతోను ఒకరికొకరు ఎల్లప్పుడూ పోరాడారు. ఇశ్రాయేలు ప్రజలు ఇంతకు ముందు ఎన్నడును స్వతంత్రులుగా ఉండలేదు కాబట్టి, వారు పొందిన స్వాతంత్ర్యమును ఎలా ఉపయోగించాలో తెలియలేదు.

దేవుని మరియు ఒకరికొకరిని ఎలా ప్రేమించాలో తెలుపుట కొరకు దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు పది ఆజ్ఞలను ఇచ్చాడు. ఏది తప్పో ఏది ఒప్పో తెలుసుకొనుటలో కూడా ఈ నియమాలు ఇశ్రాయేలు ప్రజలకు సహాయం చేశాయి. వారు ఈ నియమాలను అనుసరించినప్పుడు, దేవుడిచ్చిన స్వాతంత్ర్యమును అనుభవించేవారు.

దేవుని ప్రేమించి ఆయన మాట వినుటకు నిర్ణయించుకున్నప్పుడు, మనము పది ఆజ్ఞలను పాటించాలని కోరతాము. ఇతరులను ప్రేమించుటకు అవి ఎలా సహాయం చేస్తాయో మనము చూస్తాము, మరియు వాటిని అనుసరించుట ద్వారా మనము పొందుకొను స్వాతంత్ర్యమును ఆస్వాదిస్తాము.

## చర్చ & ముఖ్య వచనము *(సుమారుగా 10 నిమిషాలు)*

నేను మిమ్మును ఒక ప్రశ్న అడుగుతాను, దాని జవాబును మీ స్నేహితునితో చర్చించండి.

**ప్రశ్న#1:** దీనిని గూర్చి ఆలోచించండి: మీకు నియమాలు ఎలా మేలు కలిగిస్తాయి?
**సాధ్యమైన జవాబులు:** అవి మనలను సురక్షితముగా ఉంచుతాయి. అవి మనలను అపాయము నుండి తప్పిస్తాయి. ఇతరులకు హాని కలిగించకుండా అవి కాపాడతాయి.

మంచిది! ఇప్పుడు మరొక ప్రశ్న అడుగుతాను. మీ ప్రక్కన ఉన్నవారితో దీనిని గూర్చి కొద్ది సేపు చర్చించండి.

**ప్రశ్న#2:** పది ఆజ్ఞలు మన పట్ల దేవుని ప్రేమను ఎలా చూపిస్తాయి?
**సాధ్యమైన జవాబులు:** దేవుడు మన తండ్రైయున్నాడు, మరియు మన కొరకు ఆయన ఉత్తమమైన వాటిని ఇస్తాడు. మన మేలు కొరకు మన యొద్ద నుండి దేవుడు ఆశించు విషయములను అవి మనకు జ్ఞాపకము చేస్తాయి.

మంచిది! మరొక ప్రశ్న. మీరు ఈ రోజు ఇంత వరకు మాటలాడనివారితో దీనిని కొన్ని నిమిషాలు చర్చించాలని కోరుచున్నాను.

**ప్రశ్న #3:** పది ఆజ్ఞలను మనము ఎక్కడ చూస్తాము మరియు నేటి మన లోకములో ఈ ఆజ్ఞలను మరియు ఇతర లేఖనములను మనము ఎందుకు అనుసరించాలి?
**సాధ్యమైన జవాబులు:** అవి బైబిలులో కనిపిస్తాయి. దేవుని ఆజ్ఞలను పాటించుట మనలను స్వాతంత్ర్యములోనికి నడిపిస్తుంది కాబట్టి దేవుని ఆజ్ఞలను పాటించుట చాలా అవసరము. దేవుని ఆజ్ఞలు మనలను పరిశుద్ధముగాను, నిజాయితీగాను, ప్రేమగలవారిగాను ఉంచుతాయి.

మీ సంభాషణలను మీలో ఎవరైనా పంచుకోవాలనుకుంటున్నారా? *(కొన్ని జవాబులను విని వాటికి స్పందించండి.)* కొనసాగుటకు ముందు, మన ముఖ్య అంశమును మరొకసారి చూద్దాము.

*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*

పది ఆజ్ఞలు వ్రాయబడియున్న పలకలను దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు ఇచ్చాడు. దేవుడు మనకు కూడా ఒక దానిని ఇచ్చాడు: అది బైబిలు. బైబిలులో వ్రాయబడిన ప్రతి పదము మనకు మేలు కలిగించేదిగాను దేవుని మరియు ఇతరులను ప్రేమించుట నేర్పించేదిగాను ఉన్నది. దీనిని బైబిలులోని క్రొత్త నిబంధన పుస్తకమైన 2 తిమోతి పత్రిక, 3 వ అధ్యాయము 16, 17 వచనాలలో చదవవచ్చు.
*(మీ బైబిలును తెరచి ముఖ్య వచనమును పంచుటకు సిద్ధపడండి.)*

**దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది.**

*ముఖ్య వచనమును పిల్లలు కొన్నిసార్లు వల్లించిన తరువాత ముందుకు కొనసాగండి.*

## అభ్యాసిక పాఠము & ముగింపు *(సుమారుగా 15 నిమిషాలు)*

జీవితములో నియమాలు ఉండటం ద్వారా మనము దానిని ఆనందించలేము అని అనుకుంటాము. అవి మన స్వాతంత్ర్యముకు ఆటంకం కలిగిస్తాయని అనుకోవచ్చు. అయితే, దేవుని నియమాలు శాంతిని స్వాతంత్ర్యమును అనుగ్రహిస్తాయి. దీని అర్థమును మీకు చూపుతాను.
*గోలీ, ప్లేటు, మరియు గిన్నెను తీసుకొని గుంపు మధ్యలోకి వెళ్లండి. పిల్లలను చుట్టూ చేరమనండి. ఒకరికి ప్లేటును మరొకరికి గిన్నెను ఇవ్వండి. గోలీని పైకి లేపండి.*

గోలీ మన జీవితమును సూచిస్తుంది మరియు ప్లేటు నియమాలు లేకపోవుటను సూచిస్తుంది అని ఊహించండి.
*గోలీని ప్లేటులో పెట్టి ఆ చిన్న బిడ్డను స్థిరముగా నిలబడమని చెప్పండి.*

మన జీవితములో నియమాలు లేకపోతే, అంచునుదాటి బయటకు వెళ్లకుండా మనలను ఆపగలిగినది ఏది లేదు.
*గోలీ అటు ఇటు కదిలే విధంగా చిన్నబిడ్డను కదలమనండి. ముందు నిదానంగా చేయమని చెప్పండి.*

ఆరంభములో అది ఆనందంగా అనిపిస్తుంది, కాని తరువాత...
*గోలీను వేగంగా అటు ఇటు తిప్పమనండి. అది ప్లేటులో నుండి క్రింద పడిపోతుంది. గోలీని పైకి లేపి పట్టుకోండి.*

మన జీవితములో అంచులు దాటి వెళ్లడం అంటే మనము తప్పు దారి పట్టినట్లే. మనము ఇతరులకు హాని కలిగిస్తాము, మనలను మనము హానిపరచుకుంటాము. నియమాలు లేకుండా, మనలను భద్రపరచగలిగేది ఏది లేదు. పడిపోతామనే భయం ఉంటుంది కాబట్టి మనము శాంతితో జీవించలేము.
*గోలీని తీసుకొని గిన్నెలో వెయ్యండి.*

ఏది తప్పో ఏది ఒప్పో తెలుసుకొనుటలో దేవుని నియమాలు మనకు సహాయం చేస్తాయి. ఇతరులతో ఎలా వ్యవహరించాలో, దేవుని ఘనపరచు విధముగా ఎలా జీవించాలో తెలుసుకొనుటలో అవి మనకు సహాయపడతాయి.
*గిన్నెలో ఉన్న గోలీని అటు ఇటు తిప్పమని గిన్నెను పట్టుకున్న చిన్న బిడ్డను కోరండి. చాలా త్వర త్వరగా తిప్పమని ఆ చిన్న బిడ్డను అడగండి, కాని గిన్నెకున్న అంచుల కారణంగా ఆ గోలీ పడిపోదు.*

ఇక్కడ గిన్నె అంచులు దేవుని భద్రతను సూచిస్తాయి. మనము దేవుని నియమాలను పాటించినప్పుడు, మన జీవితములు పాడైపోతాయి అనే భయము లేకుండా ఎక్కువ స్వాతంత్ర్యమును, ఎక్కువ శాంతిని అనుభవించగలగుతాము. మనకు ఏది మంచిదో దేవునికి తెలుసు కాబట్టి ఆయనను మనము నమ్మవచ్చు. మనము దేవుని మాట విన్నప్పుడు, ఆయన నుండి వచ్చు మంచి వస్తువులను అనుభవించు అవకాశం మనకు లభిస్తుంది.

దేవుని మాట వినుట సులభం కాదు కాని దేవుని మాట వినేవారు వేరుగా జీవిస్తారు. దేవుని మాట వినుట మూర్ఖత్వమని చెప్పేవారు ఈ లోకములో చాలామంది ఉన్నారు. దేవుని మాట వినుటకు విశ్వాసం కావాలి. మనకు ఏది అవసరమైయున్నదో ఆయనకు తెలుసు అని నమ్ముటకు విశ్వాసం కావాలి. ఇది సులువైన పని కాదుగాని, ఎంతో ఉపయోగకరమైనది.

మన సూపర్‌బుక్ ఎపిసోడ్ లో, దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు ఎన్నో ఇచ్చాడు. అయినను, ఆయనను నమ్ము విశ్వాసము వారికి లేకపోయింది. దేవుడు ఆయన ప్రజల కొరకు అద్భుతమైన కార్యములను సిద్ధం చేశాడుగాని, వారు ఆయనను నమ్మవలసియుండెను. దేవుడు మీ కొరకు అద్భుతమైన విషయములను కలిగియున్నాడు. దేవుని నమ్ముటకు మీకు విశ్వాసం ఉన్నదా?
*గోలీని తిప్పుట ఆపమని చిన్నబిడ్డను కోరండి. ప్లేటు, గిన్నెను తీసుకొని గదిలో ముందుకు వెళ్లండి.*

ప్రార్థన చేద్దాం. ప్రార్థన అనగా దేవునితో మాట్లాడుట. కొన్ని నిమిషాలు మౌనంగా ప్రార్థన చెయ్యండి; తరువాత నేను మనందరి కొరకు ప్రార్థిస్తాను.

మీరు ప్రార్థించుచుండగా, ఆయనిచ్చిన నియమాల కొరకు దేవునికి వందనాలు తెలుపండి. వాటిలో మనకు కలుగు స్వాతంత్ర్యమును బట్టి ఆయనకు వందనములు తెలపండి. ఆయనిచ్చిన నియమాలను అనుసరించునట్లు సహాయం చేయమని దేవుని కోరండి.
*పిల్లలను కొద్ది సేపు మౌనంగా ప్రార్థన చేయనియ్యండి; తరువాత పిల్లల కొరకు ప్రార్థించండి.*

దేవా, నీవు నమ్మదగినవాడవు. నీవు మమ్ము ను ప్రేమించుచున్నావు మరియు మాకు ఏది అవసరమో నీకు తెలుసు. నిన్ను నమ్మునట్లు సహాయం చేయము. నీవిచ్చు నియమాలను పాటించి నీలోని స్వాతంత్ర్యమును అనుభవించుటకు మాకు సహాయం చేయుము. ఆమేన్.

*ఈ రోజుకు మన వద్ద ఉన్న సమయము ఇంతే. మాతో సమయము గడిపినందుకు ధన్యవాదాలు. మనము వెళ్లుటకు ముందు, ముఖ్య అంశమును మరొకసారి చెబుదాము.*
*ముఖ్య అంశమును కదలికలతో పునరావృత్తము చేయండి.*
*పిల్లలను ఇంటికి పంపివేయండి.*

ముగింపు